2
వరి గ్రేడ్ – ఏకు రూ.2,389



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం। 14। అక్టోబరు। 2025 పేజీలు 4

# మెరుగైన సదుపాయాలకు ప్రాధాన్యం

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



3

# తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

3





4

# సామూహిక సీమంతాలు



# రెండు చోరీ కేసులు ఛేదించిన పోలీసులు

గాంధారి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలో జరిగిన రెండు దొంగతనాల కేసులను పోలీసులు విజయవంతంగా ఛేదించి దొంగను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, సుమారు 25 రోజుల క్రితం గాంధారి%-%చద్మల్ రోడ్డులో ఉన్న శివభక్త మార్కండేయ స్వామి ఆలయం హుండీని గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. అదే రోజు గాంధారి పెద్దమ్మ కాలనీకు చెందిన నాగ్లూర్ సాయికుమార్‌కు చెందిన స్ప్లెండర్ ప్లస్ బైక్ (నంబర్ %ూ్రా 25 ఎ% 1075)ను కూడా దొంగలు అపహరించారు. ఈ ఘటనలపై బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా దృశ్యాలను విశ్లేషించి దొంగను గుర్తించిన పోలీసులు, అతని కదలికలపై నిఘా పెట్టారు. సోమవారం గాంధారి కల్లు దుకాణం వద్ద కల్లు తాగుతూ ఉన్నట్లు సమాచారం రావడంతో, యస్.ఐ. ఆంజనేయులు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని దొంగను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, ఆలయం హుండీని పగులగొట్టి నగదు దొంగిలించానని, అదే బైక్‌ను కూడా తానే దొంగతనం చేశానని నిందితుడు ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుండి □470 నగదు, బైక్‌ను పోలీసులు రికవరీ చేశారు. నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, ఆయనను న్యాయ పరిరక్షణ కింద జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు గాంధారి యస్.ఐ. ఆంజనేయులు తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా దొంగను గుర్తించడంలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ సంజయ్ కుమార్, బంతిలాల్ ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



## విద్యార్థులకు నోటు బుక్స్,పెన్నుల పంపిణీ

నాగిరెడ్డిపేట్,అక్టోబర్13(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు కూతురైన అమూల్య జన్మదిన సందర్భంగా సోమవారం నోటు బుక్స్,పెన్నులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనసూయ,పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయక్,ఎఫ్ఎ రాములు,ఉపాధ్యాయులు రాకేష్, రియాజ్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా రాజశేఖర్ బాధ్యతలు స్వీకరణ



రామారెడ్డి అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం నూతన ఎస్సైగా పి. రాజశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ప్రస్తుతం ఎస్ఐ గా పని చేసిన లావణ్య గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపిక కావడం వలన, బీర్కూరులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి. రాజశేఖర్ బదిలీపై రావడం జరిగింది.

## ఎల్లారెడ్డి వైన్స్ షాపులో చోరీ

ఎల్లారెడ్డి అక్టోబర్-13(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని త్రిశూల్ వైన్స్ షాపులో చోరీ అయినాట్లు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు. వివరల్లోకి వెళితే రోజు మాదిగనే మహేందర్ గౌడ్ రోజు మాదిరిగానే సోమవారం ఉదయం వైన్స్ షాప్ తీసి చూడగా షాపు నందు వస్తువులు చిందరవందరగా పడి ఉండి షాప్ లోనే క్యాష్ కౌంటర్లో లోని డబ్బులు సుమారు 15 వేల నగదు దొంగిలించబడి ఉన్నాయని మహేందర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## వరి గ్రేడ్ -ఏకు రూ.2,389

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్ 13,ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కొనుగోలు కేంద్రాన్ని నిజామాబాద్ ఆర్డిఓ రాజేందర్ కుమార్ సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తాహసిల్దార్ వెంకట్రావు,పిఏసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డిలకు పలు సూచనలు చేశారు,ఆర్డీవో రాజేందర్ కుమార్,తహసిల్దార్ వెంకట్రావులకు పిఏసిఎస్ సహకార సంఘం చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి శాలువలతో సన్మానించారు.రైతులు తెచ్చిన వారి ధాన్యాన్ని వెనువెంటనే తూకం చేయాలన్నారు,వరి ధాన్యం గ్రేడ్ ఏ కు 2389 రూపాయలు,,కామన్ వరి ధాన్యానికి 2369, రూపాయలు,ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు తెలిపారు,రైతులు దళారులను నమ్ముకొని ధాన్యాన్ని అమ్ముకుంటే హరిగోశలు పడాల్సి వస్తుందని సూచించారు,కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని వెను వెంటనే మ్యాచర్ ద్వారా చూసి తొందరగా మార్కెట్ యార్డుకు లారీలలో తరలించేటట్లు చూడాలని తెలిపారు. లారీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు, వరి ధాన్యాన్ని తరలించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా బాధ్యత వహించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ గోపాల్ మాణిక్యం గంగారం డాక్టర్ పరమేష్ ఆర్ ఐ మోహన్,వీడిసి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,క్లస్టర్ అధికారి సత్యనారాయణ,మానిటరింగ్ అధికారి మయూరి,సెక్రెటరీ శ్రీకాంత్,సెంటర్ ఇన్చార్జ్ ప్రసాద్, కిషన్,మెండే రవి, మల్లయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## హెల్మెట్ తప్పనిసరి

గాంధారి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు గ్రామంలో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాబృందం సభ్యులు గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నాటక రూపంలో ప్రజలకు వివిధ సామాజిక సందేశాలను అందించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనంపై ప్రయాణించవద్దని, ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం కోసం ఓటును అమ్మకూడదని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. చెట్లు నాటడం ద్వారా పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను పెంచాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ గ్రామం %-% ఆరోగ్య గ్రామం లక్ష్యంగా మలవిసర్జన బయట చేయరాదని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి. రవి, గంగారెడ్డి, సాయిలు, సురేష్, సంగారెడ్డి, రాములు తదితరులు పాల్గొని కళాబృందం ప్రదర్శనను ప్రశంసించారు. ప్రజల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

## కె. టి. ఎస్ విద్యార్థి బామన్ గవాస్కర్ కు రెండో స్థానం



గాంధారి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ఎస్‌జిఫి గేమ్స్ డిస్ట్రిక్ట్ మీట్‌లో కె.టి.ఎస్ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచి రెండో స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి బామన్ గవాస్కర్ అద్భుత ప్రదర్శనతో రేపు నిజామాబాద్‌లో జరగనున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ మీట్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పరుశురాం మాట్లాడుతూ విద్యార్థి కృషి, క్రమశిక్షణ ఫలితంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. క్రీడల్లో కూడా విద్యతో సమాన ప్రాధాన్యత ఉండాలని, ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణ కావాలని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ హరిసింగ్, సూరత్ రామ్, విజయ్ తదితరులు గవాస్కర్‌ను అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



## కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు

గాంధారి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారని ఆప్తాల్మిక్ ఆఫీసర్ డాక్టర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశామని పేర్కొన్నారు.చూపు మందగించిన వారు కంటి అద ్దాలు వాడాలని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని ఆయన సూచించారు. చిన్న సమస్యనైనా నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఇబ్బందిగా మారవచ్చని హెచ్చరించారు. ఈ శిబిరం ద్వారా అనేక మంది రోగులు లబ్ధి పొందారు. వైద్య బృందం కంటి సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ శ్రద్ధ వహించాల్సిన అంశాలను వివరించారు.

## పోలీస్ ప్రజావాణిలో 20 ఫిర్యాదులు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13( ప్రజా జ్యోతి)
నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 20 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# మెరుగైన సదుపాయాలకు ప్రాధాన్యం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రాన్ని సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు , వసతులు అందుబాటులో ఉండాలని ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు.పోలీస్ శిక్షణ సెంటర్ అనేది పోలీస్ అధికారుల భవిష్యత్తు పాత్రను తీర్చిదిద్దే కేంద్రం. ఇక్కడ శిక్షణ పొందేవారికి శారీరక, మానసిక అభివృద్ధి జరిగేలా



వాతావరణం ఉండాలి. తగిన వసతులు, శిక్షణా పరికరాలు, శిక్షకులు అందుబాటులో ఉండేలా చూడాలి అని పేర్కొన్నారు. సెంటర్‌లో వసతులు, ట్రైనింగ్ సెంటర్ గదులు, వంటశాల, నీటి సరఫరా, శౌచాలయాలు, ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్. తక్షణమే కొంతమేర మెరుగుదలలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ఎమ్. రమ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల అశోక టౌన్ షిప్ లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు.
ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

కమ్మర్ పల్లి అక్టోబర్ 13ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి తహసీల్దార్ కార్యలయాన్ని సోమవారం రోజున సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవినా తనిఖీ చేసి రికార్డు లను చూసారు. రెవెన్యూ సదస్సు ధరఖాస్తు లపై పర్శి లించాలని తహసీల్దార్ ప్రసాద్ ను ఆదేశించారు.ఆఫీస్ రికార్డు రూమ్ ను పరిశీలించారు తగు సూచనలు చేశారు.కార్యాలయం అర్ ఐ శరత్, సిబ్బంది ఉన్నారు.

## పోషణ్ మాసం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13( ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్రంలో సోమవారం ఐ సి డి సి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అరవింద పాల్గొని అనంతరం మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు,0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు ముర్రుపాలన గూర్చి వివరించారు. పౌష్టిక ఆహారం దీంట్లో లభిస్తాది అనే విషయాన్ని తల్లులకు చాలా చక్కగా వివరించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ.. పోషణ మాసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు గర్భిణీ మొదటినుండి వెయ్యి రోజుల వరకు పిల్లలకు అది ముఖ్యమైన కాలం. ఈ సమయంలో పిల్లలు శారీరకంగా మానసికంగా భావద్వీకలు అతివేగంగా అభివృద్ధి, జరుగుతాయని ఆ సమయంలో ఆ సమయంలో ఆటపాటలతో విద్యను అందించి, వయసుకు తగ్గ బరువు ఎత్తులను కొలత తీసి గుర్తించి ఏదైనా లోపాలు ఉంటే తల్లులకు అవగాహన కల్పిస్తారు అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలకు, ప్రైమరీ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు ఆటలు ఆడించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. అలాగే తల్లులకు వంట కార్యక్రమాల పోటీ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, అంగన్వాడి సూపర్వైజర్స్ సవిత, అరుణకుమారి, నాగలక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నరేష్, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సతీష్ గౌడ్, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ముళ్ల కంపల తొలగింపు

ప్రజాజ్యోతి ఎఫెక్ట్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో అంగడి బజార్ లో. ముండ్ల పొదలతో కప్పివేసిన విద్యుత్ లైన్ ట్రాన్స్ఫార్మర్, ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా అనే శీర్షికతో అక్టోబర్ 4న ప్రజా జ్యోతిలో ప్రచురించిన వార్తకు. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ కు దగ్గరగా ఉన్న ముండ్ల పొదలను తొలగించారు. ప్రజా జ్యోతిలో వచ్చిన వార్తకు స్పందించి, ముండ్ల పొదలు తొలగించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజా జ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడైనా ఏ సమస్యలైనా ప్రజలకు మేలు చేసే వార్తలు రాయాలని వారు కోరారు.


ప్రజాజ్యోతి
05 Oct 2025 - Page 7
ముండ్ల పొదలతో కప్పేసిన విద్యుత్ లైన్, ట్రాన్సుఫార్మర్
– ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా

## విద్యార్థులను రావొద్దన్నారు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి)
ఎస్సీ ఎస్టీ విద్యార్థులను రావద్దన్న కార్పొరేట్ సంస్థలు బెస్ట్ అవైలబుల్ పథకం బకాయి నిధులు వెంటనే మంజూరు చేయాలి. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముట్టడి, రాస్తారోకో, ధర్నా నిర్వహించిన విద్యార్థులు. దసరా సెలవుల నుండి కార్పొరేట్ విద్యాసంస్థలు బకాయి బిల్లులు కట్టే వరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థుల స్కూళ్లకు రావద్దని తల్లిదండ్రులకు మెసేజ్లు పంపారని మాల మహానాడు అధ్యక్షుడు సఖి విజయ్ తెలిపారు. బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయిల ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, అనంతరం ఆయన మాట్లాడుతు.. ఫీజు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని మాల మహానాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు, ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కూడా తమ కోర్స్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్స్ అడిగితే ప్రభుత్వం ఇంకా ఫీజు రియంబర్స్మెంట్ చేయలేదని తల్లి తండ్రుల బ్లాంక్ చెక్స్ త్మీకొని సర్టిఫికెట్స్ ఇస్తున్నారు అని అన్నారు, రైతు బందు విషయం లో వృద్యాప్య పెన్షన్స్ ల విషయం లో తీసుకుంటున్న శ్రద్ధ విద్య విషయం లో ఎందుకు తీసుకోడం లేదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బకాయిలు చెల్లించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన బకాయిలు చెల్లించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై విపక్ష సూపుతున్నారని ఆయన అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క విద్యార్థుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఓటు హక్కు లేదు అని చిన్న చూపు చూస్తున్నారు అని ప్రశ్నించారు. బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయిలు విషయం లో పోరాటం చేయడానికి మాల మహానాడు నిజామాబాదు జిల్లా కమిటీ పూర్తి మద్దతూ తెలుపుతున్నామని సర్ప్య విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాలలకు తాళం




నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి)
సమయపాలన పాటించని పశు వైద్యశాల సిబ్బంది. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల పశు వైద్యశాలకు తాళం ఉండడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సిరికొండ మండల కేంద్రంలో పశు వైద్య శాల కార్యాలయం సోమవారం 9:30నుండి 9:45 నిమిషాల వరకు సిబ్బంది రాక తాళం వేసి ఉంది. కార్యాలయం ఎదుట బోర్డుపై 9 %ూఎ ౯శీ 1 జూఎ,130జూవ్ శీ 4జూఎ% అని బోర్డుపై రాసి ఉంది. సిబ్బంది లేక పశువులు తీసుకొచ్చిన రైతులు వెనుదిరిగి వెళుతున్నారు. ఇన్చార్జి డాక్టర్ కూడా అందుబాటులో లేరని గ్రామస్తులు తెలిపారు. పశు వైద్యశాల సిబ్బంది సమయానికి లేకపోవడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పశువుల ఆసుపత్రి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సామూహిక సీమంతాలు

రెంజల్, అక్టోబర్ 13 ( ప్రజాజ్యోతి ) :



రెంజల్ మండలం లోని ఐసీడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణి మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణీ మహిళలు పౌష్టికారాన్ని తీసుకోవాలని సిడిపిఓ పద్మజ అన్నారు.సోమవారం రెంజల్ మండలకేంద్రం లో గల రైతు వేదికలో పోషణ మాస కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణీ మహిళలు సంపూర్ణ పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యకరమైనటువంటి శిశువుకు జన్మనిస్తారని వివరించారు. జన్మించిన శిశువులకు ఉపయోగపడే విధంగా ఓ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కమలాకర్, ఐసిడిఎస్ సిబ్బంది, సౌజన్య,సావిత్రి, నరేష్ గౌడ్, అంగన్వాడీ, సిబ్బంది, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**- ఎల్లారెడ్డి డిఈఈకి వినతిపత్రం ఇచ్చిన కుటుంబ సభ్యులు.**



నాగిరెడ్డిపేట్,అక్టోబర్13(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఓ కుటుంబం ఆర్థికంగా చితికి పోవడంతో పాటు ప్రాణాల మీదికి వచ్చిందని బాధిత వ్యక్తి భార్య బాలమల్లేశ్వరి ఎల్లారెడ్డి డిఈఈ విజయ్ సారథికి వినతి పత్రం అందజేశారు. మండలంలోని గోపాల్ పెట్ గ్రామానికి చెందిన యాదగిరి విద్యుత్ సిబ్బంది వద్ద క్యాజువల్ లేబర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత ఆరు నెలల క్రితం తాండూరు సబ్ స్టేషన్ పరిధిలో గల ధర్మారెడ్డి ఫీడర్ కింద ఉన్న వెంకంపల్లి గ్రామంలో విద్యుత్ మరమ్మతులు చేపట్టేందుకు ఎల్సీ ఇవ్వమని ఆపరేటర్ రవిని క్యాజువల్ లేబర్ యాదగిరి కోరారు.కాగా ఆపరేటర్ నిర్లక్ష్యంతో వెంకంపల్లికి ఎల్సీ ఇవ్వకుండా ధర్మారెడ్డికి ఇవ్వడంతో యాదగిరి విద్యుత్ ఘాతానికి గురై ఆసుపత్రి పాలయ్యాడు. బాధితుడు యాదగిరి విద్యుత్ ఘాతంతో పనిచేసేందుకు శరీరం సహకరించపడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని,బాధితుడి భార్య బాలమల్లేశ్వరికి విద్యుత్ శాఖలో చిన్న ఉద్యోగం అందించి కుటుంబాన్ని ఆర్థిక కష్టాల నుంచి ఆదుకోవాలని డిఈఈ విజయ సారథిని వినతి పత్రంలో కోరారు.దింతో ఉన్నత అధికారులతో చర్చించి బాధిత కుటుంబానికి తగు సహాయ సహకారాలు అందిస్తామని డీఈఈ తెలిపారు.




# అంగన్వాడీ కేంద్రంపై సీడీపీఓ విచారణ

**కమ్మర్ పల్లి అక్టోబర్ 13,ప్రజా జ్యోతి.**

కిరాణా షాప్ లో అంగన్వాడీ గుడ్లు అనే శీర్షిక ప్రజా జ్యోతి పత్రిక లో సోమవారం రోజు ప్రచురణ కావడం వలన సీడీపీఓ స్వర్ణ లత ఆధ్వర్యంలో ఏసీడీపీఓ జ్ఞానేశ్వరి, సూపర్ వైజారు గంగ హంస లు కమ్మర్ పల్లి మండల కేంద్రం వున్న కోడ్ నెంబర్ 1803168 గల సెంటర్ అంగన్వాడీ కేంద్రం లో విచారణ నిర్వహించరు. అంగన్వాడీ సెంటర్ లో లబ్ధిదారులు కానీ వారికీ 10 గుడ్లు ఇచ్చి నట్లు కార్యకర్త ఒప్పుకోవడం తో ఆమె కు సీడీపీఓ స్వర్ణలత మెమో జారీ చేసి నట్లు తెలిపారు. కార్యకర్త పై తదు పరి శాఖ పర్మాయినా చర్యలు తీసుకుంటామన్నారు.

## దొంగలను పట్టుకోవాలి

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 13

ఇందల్వాయి మండలం లింగాపూర్ గ్రామంలో చోరికి గురైనటువంటి బాధిత కుటుంబాన్ని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరాటే రమేష్, ముదిరాజ్ మండల కమిటీ అధ్యక్షులు మచ్చ రఘురామ్ ముదిరాజ్ లు పరామర్శించారు. అనంతరం కరాటే రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... మూడేడ్ల జగన్ భార్య, పిల్లలు తల్లిని వదిలీ కుటుంబాన్ని పోషించడానికి విదేశాలకు వెళ్లి రూపాయి రూపాయి కూడా పెట్టి సంపాదించి కుటుంబాన్ని పోషిస్తున్నారని అన్నారు. బతుకమ్మ పండగ రోజే ఇలా జరగడం బాధాకరమని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. చిన్న గ్రామంలో భారీ దొంగతనం జరగడాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకోవాలని కోరారు. ఇందల్వాయి పోలీసులు తక్షణమే వీలైతే డాగ్ స్క్వాడ్ తో చర్యలు చేపట్టి బంగారాన్ని దొంగిలించిన దొంగలను పట్టుకోవాల్సిందిగా కోరారు. ఈ చోరీ కేసులో ఇందల్వాయి పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.






# ఉలెన్ జాకెట్స్ , హవర్ సాక్సుల పంపిణీ

నిజాంబాద్ రూరల్: అక్టోబర్, 13 (ప్రజా జ్యోతి)

చలికాలంలో విధుల నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికికష్టమవుతున్నదన్న ముందు జాగ్రత్తలో భాగంగా సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాదులోనీ ఎ.ఆర్, సివిల్ పోలీస్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, హోవర్ సాక్స్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ ఉలెన్ జాకెట్స్ లు సద్వినియోగం చేసుకోవాలని, విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సబ్-ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లు నిషిత్, సుమన్ తదితరులు ఉన్నారు.